



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 15 మే 2025 - పేజీలు 8


# రంగుల కూరగాయల వెనుక రసాయనాల విషం..!





## కూర'గాయాల'తో విషతుల్యం

- ప్రమాద గంటికలు మోగిస్తున్న పురుగుమందులు
- కూరగాయలు చెడిపోకుండా రసాయనాలు పిచికారి
- సర్వేల్లో వెల్లడవుతున్న భయంకర నిజాలు
- చైతన్య పరచని అధికారులు
- కూరగాయల వ్యాపారులపై నిఘా లోపం




రంగుల కూరగాయల వెనక విషతుల్యమైన రసాయనాల చరిత్ర ఉంది కూరగాయల తోటలపై అడ్డుగోలుగా ప్రమాదకరమైన పురుగుమందులను. పిచికారి చేయడం వల్ల ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని గాలి, నీరు కలుషితమై అన్ని రకాల ప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. పర్యావరణ మిత్రులు అంతరించిపోయాయి. నిత్యం కూరగాయ తోటలో ప్రమాదకరమైన మందులను పిచికారి చేయడం వల్ల ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రిపాల వుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదం నుంచి బయటపడి బ్రతికినా అవిటి బతుకు తో  కొందరు జీవచ్ఛవాలుగా మారుతున్నారు. దీనిపై శాస్త్రవేత్తలు పరిశోధన చేసినా అవి వెలుగులోకి రావడం లేదు. కొంతమంది కూరగాయల వ్యాపారులు మార్కెట్లో వాటిని ఎక్కువ కాలం నిర్వహించేందుకు కొన్ని రసాయన కూరగాయలపై స్ప్రే చేస్తున్నట్టు కూడా తెలుస్తోంది. దీనిపై ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవడం లేదు. వినియోగదారుడు మాత్రం విషరసాయనాలను కూరగాయలపై పిచికారి చేస్తున్నా. రంగు చూసి మురిసిపోయి వాటిని కొని ఉపయోగిస్తూ ఆరోగ్యానికి దూరంగా అనారోగ్యానికి దగ్గరగా బ్రతుకుతున్నాడు.. ఇది వాస్తవం.. ఇలా విషతుల్యమవుతున్న కూరగాయలు విషయంలో చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది...

*గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో*

మార్కెట్లోలో విషపూరిత కూరగాయలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. భూగర్భ జలాలు ఒక ప్రక్క కలుషితం అవుతుంటే మరో ప్రక్క కూరగాయ తోటలను బ్రతికించుకునేందుకు ప్రమాదకరమైన పురుగుమందులను యదేచ్ఛగా వాడుతున్నారు. ఒకప్పుడు పరిశుద్ధమైన భూగర్భ జలాలు లభ్యమయ్యే ఉమ్మడి గుంటూరు జిల్లాలో నేడు భూగర్భ జలం కూడా కలుషితమైపోయింది. కృష్ణానదిపరీవాహక ప్రాంతాలో పండిస్తున్న

మిగతా 3లో

# దుగ్గిరాల మండలంలో బెల్ట్ షాపులు జోరు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల గ్రామాల్లో బెల్ట్ షాపులు జోరు కొనసాగుతుంది. గ్రామాలలో ప్రభుత్వ నిర్ణయించిన షాపులను ఇష్టారాజ్యంగా మార్చి ఎక్కడబడితే అక్కడ  పెట్టుకున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో పలు విమర్శలకి తావిస్తుంది.  షాపుల స్థానంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా  వెలిసి. నా యని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. మండలంలో దక్కించుకున్న ఐదు షాపులకు 5 రెట్లు  బెల్ట్ షాపులు  గ్రామాల్లో

## దరిదాపులకు రాని ఎక్సైజ్ అధికారులు

విచ్చలవిడిగా సందు, సందు.కు  గొంతు  గొందుకు ఏర్పడడంతో మందుబాబులు లబోదిబోమంటున్నారు . ధరలు కూడా విపరీతంగా పెంచి వేస్తున్నారంటూ మందుబాబులు ఆందోళన చెందుతున్నారు. లెక్కల ప్రకారం 5 షాపులు ఉండగా షాపుల్లో అనుకున్న మేర అమ్మకాలు లేకపోవడంతోఈ మని షాపు ను. ఏకంగా మార్చివేసి చిలువూరు  గ్రామం లో. ఏర్పాటు చేశారు.ఈ మని గ్రామంలో కేటాయించిన షాపు స్థానంలో.  బెల్ట్ షాపును ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయాలు కొనసాగిస్తున్నారంటూ మందుబాబులు విలువలాడుతున్నారు.ఈ. మని నుండి చిలువూరు గ్రామంనకు షాపును ఎత్తివేసి ఈమని గ్రామంలో బెల్ట్ షాపును పెట్టినప్పటికీ ఎక్సైజ్ అధికారులు దరిదాపులకు రాకపోవడంలో ఆంతర్యం ఏమిటంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు .మండలంలో ఐదు షాపులు సిండికేట్ అయ్యేందుకు  సన్నహాలు చేసినప్పటికీ ఒక షాపు ఒప్పుకోకపోవడంతో  ఈమని గ్రామంలోని షాపును మార్చివేసి చిలువూరు గ్రామం దగ్గర పెట్టినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మౌనం పాటిస్తున్నారు .. మండల గ్రామాల్లో అధికారికంగా  బెల్ట్ షాపులు

మిగతా 3లో

# ఏపీలో డ్వాక్రా మహిళలకు శుభవార్త..
## ఇంట్లో నుంచే వాయిదాలు చెల్లించవచ్చు

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఏపీలో డ్వాక్రా మహిళలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకులు మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ (MLCC) యాప్ ద్వారా రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ యాప్ ద్వారా స్త్రీనిధి రుణాల వాయిదాలను నగదు రహితంగా చెల్లించవచ్చు. నెలవారీ వాయిదాలను ఆన్లైన్లో చెల్లించిన వెంటనే మొబైల్ కు మెసేజ్ వస్తుంది. వాయిదా చెల్లింపులో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



## శలపాడు చెరువు పరిశీలించిన చేబ్రోలు ఎంపీడీవో



**చేబ్రోలు, మేజర్ న్యూస్:** బుధవారం శలపాడు గ్రామములో కొండంబట్ల చెరువును సందర్శించి పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ ఉమాదేవి . గ్రామస్తులు ఇచ్చిన అర్జీ మేరకు గ్రామంలోని కొండంబట్ల చెరువును అర్జీదారుల సమక్షంలో పరిశీలించారు . చెరువు చుట్టూ కట్టను బలోపేతం చేసి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మొక్కలు నాటి అభివృద్ధి చేయటం వలన ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు ఇచ్చిన అర్జీ మేరకు సందర్శించి పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమృత సరోవర్ పథకం కింద , మరియు పంచాయతీ నిధుల నుండి కూడా అవకాశం ఉన్న మేరకు చెరువును అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు . అనంతరం ఉపాధి హామీ పథకము పని ప్రదేశాన్ని సందర్శించారు . శ్రామికులు తో మాట్లాడుతూ రోజుకి ?307 రూపాయలు వేతనము పొందేలా కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు . సమస్యలకు తావు లేకుండా జాగ్రత్తగా పనులు నిర్వర్తించాలని సూచించారు. పని ప్రదేశంలో ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి శ్రామికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఆరోగ్య సంబంధిత జాగ్రత్తలు పరిశీలించి , వాటిని పాటించాలని సిబ్బందికి సూచించారు. సందర్శనలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రసూల్ , స్వప్న , మండల కోఆర్డినేటర్ స్వచ్ఛభారత్ మిషన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## 20న జరుగు సమ్మెను జయప్రదం చేయండి



**తెనాలి, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగం తర్వాత కోట్లాదిమందికి జీవనోపాధి కల్పిస్తున్న రవాణా రంగాన్ని దెబ్బ కొట్టే ప్రధాని మోడీ ప్రభుత్వ విధానాలు తిప్పి కొట్టేందుకు ఈనెల 20న జరిగే దేశవ్యాపిత సమ్మెలో రవాణా రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వల్లి కోరారు. సమ్మె ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ముద్దన సాంబశివరావు లతో కలిసి కరపత్రాలు పంచుతూ గ్రూపు సమావేశాలు నిర్వహించారు. హుస్సేన్ వల్లి మాట్లాడుతూ న్యాయ సంహిత చట్టం ద్వారా కొద్దిపాటి తప్పులకు కూడా భారీ జరిమానాలు జైలు శిక్షలు విధించటం దుర్మార్గం అన్నారు. రవాణా రంగాన్ని కాపాడుకునేందుకు మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో లారీ మినీ లారీ ఆటో డ్రైవర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సాంబశివరావు మాట్లాడుతూ 20వ తేదీ ఉదయం 9 గంటలకు తెనాలి మున్సిపల్ కార్యాలయం నుండి జరిగే ప్రదర్శనలు కార్మికులు పాల్గొనాలని కోరారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వ రంగాన్ని ఇప్పుడు రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే కొత్రలను రైతులు కార్మికులు కలసి ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. తొలుత వి ఎస్ ఆర్ కాలేజీ ఎదురుగా గల మినీ లారీ స్టాండ్ ఆర్టీసీ బస్టాండ్ గంగానమ్మపేట వంతెన వద్ద కార్మికుల్ని మున్సిపల్ కార్యాలయం వద్ద మెయిన్ రోడ్డు మారిస్ పేట చెంచుపేట లోగల కార్మికుల్ని కలసి కరపత్రాలు పంచి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా ఫేక్ మీరా ఖాన్ ఎస్ కొండలు షేక్ సుభాని ఎస్ పిచ్చి రెడ్డి ఫేక్ హసన్ షేక్ జిలాని షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించండి






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించినపుడు ఏవిధమైన నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని అనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి తెలిపారు. బుధవారం కలక్టరేట్ కార్యాలయంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రాజెక్టు మేనేజర్ ఏ.లక్ష్మీ కుమారి పర్యవేక్షణలో రెవెన్యూ , అగ్నిమాపక శాఖ , పోలీస్, ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ , వైద్య ఆరోగ్య శాఖ , మున్సిపల్ శాఖ ల సమన్వయంతో మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి పేర్కొన్నారు. అనంతరం ఆర్ డి ఓ విలేకరులతో మాట్లాడుతూ వరదలు , తుఫానులు , అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించి నపుడు ప్రజల్లో అవగాహన కల్పించి వీలైనంత వరకు నష్టాన్ని తగ్గించడానికి అన్ని జిల్లాల్లో ఈ రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద న్నారు. ఇందులో భాగంగా నేడు జిల్లాలో అగ్నిప్రమాదం సంభవించినపుడు సంబంధత శాఖల సమన్వయంతో చేపట్టవలసిన నష్ట నివారణ చర్యలను మాక్ డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా చూపించ డం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలు ఎక్కువగా వున్నాయని , ఎందుకంటే సిబ్బంది ఎలక్ట్రికల్ కనెక్షనస్ అలాగే వుంచేసి కంప్యూటర్ , ప్రింటర్స్ వంటి వాటిని అలాగే వదిలి వేసి వెళతారని పవర్ సప్లయ్ లోపాలతో షార్ట్ సర్క్యూట్ జరుగుతుందన్నారు. ఎలక్ట్రికల్ బోర్డును అప్పుడప్పుడు తనిఖీ చేస్తూ వుండాలని , లేకపోతే ఇటువంటి ప్రమాదాలు సంభవించే అవకాశాలు వుంటాయన్నారు. ఏదైనా కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖకు తెలియజేస్తే ప్రమాదాన్ని అరికట్టవచ్చన్నారు. ప్రతి కార్యాలయంలో ఫైర్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ వారు వచ్చే లోపు మనం కొంత నష్ట నివారణ చేసుకునే అవకాశం వుందన్నారు.

జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినపుడు ప్రాణ, ఆస్తి నష్ట నివారణ ప్రధాన ఉద్దేశమని, ఈ రోజు కలక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్ లో ఫైర్ యాక్సిడెంట్ జరిగినపుడు ముందుగా ఇండికేషన్ గా పొగ వస్తుందని , కార్యాలయంలో వున్న సిబ్బందిని బయటకు తీసుకుని పోవాలని , తక్కువ సమయంలో ఎక్కువ నష్టాన్ని నివారించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. అగ్నిప్రమాదలు జరిగినపుడు రెవెన్యూ , పోలీస్, ఆపద మిత్ర , ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ , వైద్య ఆరోగ్య శాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేస్తాయన్నారు. ముందుగా డాగ్ స్క్వాడ్స్ పేలుడు పదార్థాలు వున్నాయో నని తనిఖీ చేయడం జరుగుతుందని , మెట్ల మార్గం అందుబాటులో లేనపుడు పై అంతస్తుల్లో వున్న వారిని ల్యాడర్ల ద్వారా క్రిందకు తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ , పోలీస్ సిబ్బంది స్ట్రెక్చర్ పై తరలించడం జరుగుతుందని , మెట్లు , నిచ్చెన అవకాశం లేని చోట ఫైర్ నాట్ రోప్ ద్వారా రక్షించడం జరుగుతుందన్నారు. ఈ మాక్ డ్రిల్ లో ఎన్డీఆర్ఎఫ్ ఇద్దరినీ , ఎస్డీఆర్ఎఫ్ ముగ్గురిని , ఫైర్ సిబ్బంది నలుగురిని , ఆపద మిత్ర ఇద్దరిని రెస్క్యూ చేసినట్లు తెలియజేశారు. డి యం అండ్ హెచ్ డా. విజయలక్ష్మీ మాట్లాడుతూ మాక్ డ్రిల్ లో 74 మందిని రెస్క్యూ చేసి ఫస్ట్ ఎయిడ్ చేసి రక్షించడం జరిగిందని , ఒకరికి ఇక్కడే చికిత్స అందించడం జరిగిందని , జీజీహెచ్ ను ఇద్దరికీ చికిత్స నిమిత్తం పంపడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ కు వైద్య ఆరోగ్య శాఖ , డాక్టర్లు , సిబ్బంది పూర్తిగా సన్నద్ధమై రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతి బసు , ఏఆర్ డీఎస్పీ ఏడు కొండల రెడ్డి , ఆర్ ఎఫ్ ఓ జిలానీ , జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణావతార్ , కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్ర రావు , హెచ్ సెక్షన్ పర్యవేక్షకురాలు మల్లేశ్వరి , కలక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ - కెన్యా దౌత్య సంబంధాలు మరింత బలోపేతం..!

- **కెన్యాలోని విహిగ కౌంటీ గవర్నర్ హెచ్ఈ డాక్టర్ విల్బర్ కే. ఓచ్చిలో**
- **విజ్ఞాన్స్ యూనివర్సిటీను సందర్శించిన 8 మంది కెన్యా దేశ ప్రతినిధులు**



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** భారత్ – కెన్యా దేశాల మధ్య అకడమిక్, పరిశోధనలు, అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ, ఫార్మసీ, బయో మెడికల్, స్కిల్ డెవలప్‌మెంట్, డ్రోన్ టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన, దౌత్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని కెన్యాలోని విహిగ కౌంటీ గవర్నర్ హెచ్ఈ డాక్టర్ విల్బర్ కే. ఓచ్చిలో అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కెన్యా దేశానికి చెందిన 8 మంది ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కెన్యాలోని విహిగ కౌంటీ గవర్నర్ హెచ్ఈ డాక్టర్ విల్బర్ కే. ఓచ్చిలో మాట్లాడుతూ తమ దేశంలో విద్యా అవకాశాలను మెరుగుపరచడం, సాంస్కృతిక మార్పిడిను సులభం చేయడం, కెన్యా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతేకాకుండా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన మైలురాయిని చేరుకోవచ్చన్నారు. అంతేకాకుండా కెన్యాలో వ్యవసాయం, ఆహార సాంకేతికత, స్మార్ట్ అగ్రికల్చర్, బయోమెడికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఫార్మసీ, ఇంజినీరింగ్, డ్రోన్ టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి రంగాల్లో పురోగతికి విజ్ఞాన్ యూనివర్సిటీ సహకారం కావాలని కోరారు. విజ్ఞాన్ యూనివర్సిటీ అందించే అత్యాధునిక సాంకేతిక వనరులు, పరిశోధన ప్రమాణాలు, విద్యారంగ నైపుణ్యాలు కెన్యా యువతకు ఎంతో దోహదపడతాయని గవర్నర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా డ్రోన్ సాంకేతికత, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులపై తమ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ కెన్యా ప్రభుత్వ అభ్యర్థనను యూనివర్సిటీ అధిక ప్రాధాన్యతగా పరిగణిస్తోందని, త్వరలోనే విద్య, పరిశోధన, శిక్షణల పరంగా ద్వైపాక్షిక ఒప్పందాలు జరిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి నాణ్యమైన విద్య అనేది కీలకమైనదని చెప్పారు. ముఖ్యంగా నాణ్యమైన విద్య అందరికీ సులభంగా అందించడం, సుస్థిర అభివృద్ధి లక్ష్యం, సాధారణ అధ్యయనం కాకుండా అనుభవాత్మక, ప్రశ్నోత్తర విద్య, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను విద్యార్థులకు అందించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్య, పరిశోధనలతో పాటు సాంస్కృతిక మార్పిడి, అగ్రికల్చర్ టెక్నాలజీ, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాల గురించి చర్చించారు. ఉమ్మడిగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఇరువురి మధ్య భాగస్వామ్యం పటిష్టమవ్వడంతో పాటు విద్యాపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. దీని ద్వారా విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయని వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెన్యా దేశానికి చెందిన 8 మంది ప్రతినిధులు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీస్ అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 20వ తేదీ జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తాడేపల్లి టి టి టి యార్డ్ లో ని 200 మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటారని, ఆరోజు పనిలోకి రారని కాంట్రాక్టర్ మాధవరెడ్డికి బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ కార్మికులకు ఉరి తాళ్లుగా మారేటటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు రక్తం చిందించి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే బాబురావు, ముఠామేస్త్రి టి శ్రీనివాసరావు, ఏఐటియుసి నాయకులు టి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం అమలు చేయండి

**పెదకాకాని,మేజర్ న్యూస్ :** పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ విద్యావకాశాలు అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం అమలు చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ టిడిపి రాష్ట్ర కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయస్వామికి,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి బుధవారం వినతి పత్రం అందజేశారు. వచ్చే జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యం లో తక్షణమే పథకం అమలు చేయాలని, నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.

# రంగుల కూరగాయల వెనుక రసాయనాల విషం..!

**మొదటిపేజి తరువాయి**

కూరలుకూడావిషతుల్యంగామారుతున్నట్లు ఆందోళనకర స్థితిలో లెటడ్ పరిణామం కూరగాయల్లో కనిపిస్తోంది. ఇది మూత్రపిండాలు, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విషతుల్యమైన కూరగాయలు వినియోగించడం వల్ల మెదడు సంబంధిత వ్యాధులు, చిన్నారులకు మానసిక రుగ్మతలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక చోట్ల మురుగునీరు పరివాహక ప్రాంతాల్లో కలుషిత జలాల తో కూరగాయలు పండిస్తున్నారు. వీటిని ఎక్కువ రోజులు నిలవ ఉండేందుకు అక్రమ పద్ధతులు అవలంబించడంతో పాటు అధిక దిగుబడుల కోసం క్రిమిసంహారక ఎరువులువి నియోగిస్తున్నారు. దీంతో అవి సహజగుణంకోల్పోతున్నాయి. కూరగాయలు, పండ్లు నిల్వలో తేడా ఉండటం, వాటిని వినియోగించిన ప్రజలు రోగాలబారిన.పడుతున్నారు

## పోషకాల గని గా స్వచ్ఛ కూరగాయలు

సాధారణంగా కూరగాయల్లో విటమిన్లు, ప్రోటీన్ల లాంటి పోషక పదార్థాలు ఉంటాయి. కానీ, దేశవ్యాప్తంగా పలు మార్కెట్లలో అమ్ముతున్న కూరగాయల్లో మాత్రం విష ప్రభావం ఉంటున్నట్లు తెలుస్తోంది. మానవ తప్పిదాల కారణంగా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. కలుషితమైన జలం కూరగాయల్లోకి పాకుతోంది. వివరాల్లోకి వెళితే.. నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేసిన ఓ పరిశోధనలో భయంకరమైన నిజాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా పలు పరీవాహక ప్రాంతాల్లో పండిస్తున్న కూరగాయల్లో భారీ స్థాయిలో 'లెడ్' పరిమాణం ఉందని నిర్ధరించారు. వీటిని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్, అవయవాలు దెబ్బతినడం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, మెదడు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తేల్చారు. చిన్నపిల్లల్లో మానసిక సమస్యలు సైతం తలెత్తే ముప్పు ఉంది. పంటపొలాలు, వ్యవసాయ క్షేత్రాల నుంచి తెచ్చిన ఈ కూరగాయలను కొన్నిచోట్ల ప్రజల్లోనూ, మరి కొన్నిచోట్ల ఏసి గోడౌన్ లోను ఎక్కువ కాలం నిలువచేసి మార్కెట్లకు ప్ర తరలిస్తున్నారు. అక్కడి నుంచి వారాంతపు సంతలు, వీధుల్లోని చిన్న చిన్న దుకాణాలకు వీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణాల్లో ఉండే ప్రజానీకం వీటిని ఎక్కవ శాతం వినియోగిస్తున్నారు. ఆయా మార్కెట్ల నుంచి సేకరించినకూరగాయలను పరీక్షించి చూడగా.. కొత్తిమీర, పాలకూరల్లో సాధారణ స్థాయిని మించి లెడ్ ఉన్నట్లు చెబుతున్నారు. కూరగాయల్లో లెడ్ పరిమాణం ఒక కిలోకి 2.5మి.గ్రా ఉండాల్సి ఉండగా.. కొన్నిచోట్ల.మాత్రం 2.8మి.గ్రా నుంచి గరిష్ఠంగా 7 మి.గ్రా వరకు ఉందట. లెడ్ మినహా నికెల్, క్యాడ్మియం, మెర్క్యురీ మాత్రం సాధారణ స్థాయిలోనే ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. పెయింట్, పాలిథీన్, ఆటోమొబైల్ విడిభాగాలల కాల్పుల వల్ల నదీ జలాల్లో, భూగర్భ జలాల్లో లెడ్ పరిమాణం పెరుగుతుండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ప్రజలు విషాన్నే ఆహారంగా తీసుకునే పరిస్థితి దాపురించింది. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు ఇలా అన్నింటిపై అధిక దిగుబడుల కోసం యథేచ్ఛగా పురుగు మందులను వాడుతోండటంతో వాటిని తీసుకునే వారు పలు వ్యాధుల భారిన పడ్తున్నారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తూ, పురుగు మందుల వాడకాన్ని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉంది.

మార్కెట్‌లో ఆకుకూరలు, బెండకాయ, టమాటా, మిర్చి, క్యాలిఫ్లవర్, వంకాయ ఇలా అన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసే ముందు ఓసారి వాసన చూస్తే వాటిపై పిచికారి చేసిన రసాయనాల అవశేషాలు గుప్పుమంటాయి. వీటిని కంటితో గుర్తించలేరు.. వాటిని నీటిలో కడగకుండా వంట చేశారా%ూ% ఇక అంతే.. ఆహారం కాస్తా విషతుల్యంగా మారుతుంది. ప్రస్తుతం కూరగాయలు పండించే రైతుల దిగుబడుల కోసం ఏదేచ్ఛగా క్రిమి సంహార మందులను వాడుతున్నారు.

ప్రస్తుతం కూరగాయలు, పండ్లను పండించడం కోసం ఎంతటి విష తుల్యమైనా వ్యాపారులు, రైతులు వాడేస్తున్నారు.. వారికి ప్రజారోగ్యం కంటే ధనార్జనే అధికంగా మారింది. ఇష్టారాజ్యంగా పురుగు మందులను వాడేస్తూ కూరగాయలను, పండ్లను పండిస్తున్నారు. తక్కువ సమయంలో వాటిని మార్కెట్‌కు తరలిస్తే డబ్బులను ఆర్జిస్తూ.. ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు.. డబ్బులు ఇచ్చి ఆరోగ్యాన్ని నాశనం చేసుకునేలా వ్యాపారులు పురుగు మందులతో కూరగాయలు, పండ్ల వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రతి మనిషి రోజుకు 280 గ్రాముల కూరగాయలు ఆహారంగా తీసుకోవాలి. ప్రస్తుతం 120 గ్రాముల నుంచి 140 గ్రాముల వరకు తీసుకుంటున్నారు. పల్లెలలో 50 శాతం కూడా కూరగాయలు ఉత్పత్తి కావడం లేదు. కూరగాయల ఉత్పత్తుల అత్యవసరం దృష్ట్యా సాగవుతున్న వాటిని రక్షించుకునేందుకు.. దిగుబడిని పెంచుకునేందుకు రైతులు విచక్షణా రహితంగా పురుగు మందులను వినియోగిస్తున్నారు. పరిమితికి మించి పురుగు మందుల అవశేషాలు వాడటం వలన భయంకరమైన వ్యాధులు వచ్చే ఆవకాశాలు ఉన్నాయి. జిల్లాలో సేంద్రియ సాగు విధానం సక్రమంగా ఆమలు కాకపోవడం వల్ల ప్రతి ఏటా రూ.కోట్లలో పురుగుల మందు వ్యాపారం కొనసాగుతోంది. దీనిలో సింహభాగం కూరగాయల తెగుళ్ల నివారణకే వినియోగిస్తున్నారు. దీంతో జిల్లా వాసులు కూరగాయలను కొనడం వలన సరికొత్త ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు.

## పండ్లు, కూరగాయల్లో విషతుల్యాలు

తాజా కూరగాయలతో పాటు పండ్లలోనూ పురుగు మందుల అవశేషాలు ఉంటున్నాయి. వీటిని ఆహారం ద్వారా తీసుకున్నవారు నాడీ సంబంధ వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని వైద్యులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పాలకూర, గోంగూర, తోటకూర, మెంతి, బెండ, టమాట, వంకాయ, క్యాబేజీ, క్యాలిఫ్లవర్ పంటలకు తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో విషపూరితమైన రసాయనాలను పిచికారీ చేసి రోజు విడిచి రోజు ఆకు కూరలు, కూరగాయలను మార్కె ట్‌కు తరలిస్తు న్నారు. వాటిని తినడంతో తరచూ దగ్గు, జలుబు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు పురుగు మందులు వినియోగించిన ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తినడం వల్ల వస్తున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. నిగనిగలాడే కూరగాయలు, పండ్లలోనూ విషతుల్యాలు ఉంటున్నాయంటున్నారు. వాటిని ఇష్టంగా కొని ఆరోగ్యపరంగా కష్టాన్ని తెచ్చుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఈ పంటలు సాగు చేసే రైతులు పురుగు మందులు వాడటమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## చైతన్యం ఏదీ..

రైతులు పండించే కూరగాయ పంటలకు సలహాలు, సూచనలు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించే అధికారులు పూర్తిస్థాయిలో లేరు. దీంతో వారు పంటలకు ఆశిస్తున్న తెగుళ్లు, చీడ పీడల నివారణకు, అధిక దిగుబడులను పెంచుకునేందుకు రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు. పెస్టిసైడ్ దుకాణాల వారు ఇచ్చిందే వాడటం తప్ప వారికి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న దాఖలాలు అంతంత మాత్రమే. అధికారులు రైతులను చైతన్య పరిచి ప్రత్యామ్నాయ విధానాలతో పంటలను సాగు చేయించాల్సిన బాధ్యత అధికార యంత్రంగాంపై ఉంది. ఇందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించాలి. అప్పుడే ఈ విధానంలో మార్పు వస్తుంది. కోసే ముందు పిచికారి చేయొద్దు కూరగాయల మొక్కలపై పురుగు కనిపించినా, తెగులు కనిపించినాహక్సాకొనజోల్, మోనోక్రోటోఫాస్, ఇథియాన్, సైపర్‌మిత్రిన్, క్లోరిఫైరీఫాస్, ఎసిఫేట్ వంటి మందులను రైతులు పిచికారి చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల పురుగు మందు అవశేషాలు కూరగాయలపై ఉంటాయి. పంట కోసే పదిరోజుల ముందు ఈ మందులను చల్లకూడదు. మొక్క మెత్తదనం కోసం, కాయసైజు పెరగడం కోసం సేఫ్, కాల్షియం, నైట్రోజన్, మెగ్నీషియం, బోరాన్ ఉండే సూక్ష్మ పోషక ఎరువులను వాడతారు. వీటి ప్రభావం తక్కువైనా వారం పాటు రసాయన అవశేషాలుకూరగాయలపై ఉంటాయి. వ్యవసాయం, ఉద్యాన శాఖ అధికారుల సూచనల కన్నా పురుగుమందుల దుకాణాల డీలర్లు చెప్పే మందులకు రైతులు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం విచారకరం. అవగాహన శూన్యం సేంద్రియ విధానంలో కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నా వారు పెద్దగా దృష్టి సారించటం లేదని అధికారులువాపోతున్నారు. గ్రామాల్లో రైతులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు పేర్కొంటున్నారు. పురుగు మందులు పిచికారీ చేస్తే వాటి ప్రభావం 10 నుంచి 15 రోజులవరకుకూరగాయలపైఉంటుంది. ఈవిషయంలో కొనుగోలు దారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వ్యాధులు వచ్చే అవకాశం రసాయన ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసిన కూరగాయలు తినడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. విషతుల్యమైన కూరల వల్ల నాడివ్యవస్థ, నరాల వ్యవస్థ దెబ్బతింటుంది.. కాలేయం పనితీరు పాడయ్యే అవకాశం ఉంటుంది. మూర్ఛ వచ్చే ఆవకాశం ఉంటుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్నచిన్న వ్యాధులకు కూడా శరీరం తట్టుకోదు. తరచూ జలుబు, తలనొప్పి వస్తుంది. నీరసంగా ఉంటుంది. కొన్ని మందుల వల్ల క్యాన్సర్ వంటివి కూడా సోకే ప్రమాదం ఉంది. ఇలాంటి వ్యాధులనుంచి బయట పడేందుకు ఇంట్లో కూరలు వండే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

## ఈ జాగ్రత్తలు పాటించాలి

- కూరగాయలను వండే ముందు నాలుగైదుసార్లు మంచినీటితో కడగాలి.
- ఉప్పు ద్రావణంలో కొద్ది నిమిషాలు ఉంచడం వల్ల క్రిములు పోతాయి. తర్వాత మళ్లీ మంచినీటితో శు భ్రం చేయాలి.
- అవకాశముంటే కూరగాయలు, పండ్లు పైపొరను తొలగించాలి. పై పొరనుతొలగించాలనుకుంటే ముందుగా రసాయన అవశేషాలు పోగొట్టడానికి నీటితో శుభ్రంగా కడగాలి.

# వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించండి

**షేక్ అబ్దుల్ రజాక్**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఐఏఎస్ కి వినతిపత్రం అందించిన ఏపీజిఈఏ రాష్ట్ర కార్యదర్శి & ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ( 384/2022 ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ మే 14వ తేదీ న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయంలో, ఏపీజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఐఏఎస్ ని కలిసి వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో మాట్లాడుతూ... గ్రామ సచివాలయాల్లో సుమారు 12,000 వేల మందికి పైగా వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పనిచేస్తున్నారని తెలిపి, వీరందరికీ వివిధ సంక్షేమ శాఖల సర్వీస్ రూల్స్ సవరణ చేసి ఖాళీగా ఉన్న పోస్టులను వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లతో చేయాలని కోరడం జరిగింది. వివిధ సంక్షేమ వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారులుగా నియమించాలని, అర్హులైన వారికి విద్యాశాఖలో విలీనం చేసి మెరుగైన భవిష్యత్తు కల్పించాలని, సంక్షేమ విద్యా సహాయకుల తదుపరి పదోన్నతి ఛానల్ సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కు తగ్గకుండా ఉండే విధంగా రూపొందించాలని కోరడం జరిగినది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ, సంక్షేమ విద్యా సహాయకులకు ఇతర సంక్షేమ శాఖల్లో పదోన్నతుల ద్వారా అవకాశం కల్పిస్తామని, ఇతర సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




**CHANGE OF NAME**

I, **NADENDLA PADMAVATHI** w/o **NADENDLA SIVAPRASAD,** residing at DNo. 7-88-A china kondrupadu nadimpalem post, Prathipadu mandal, Guntur district. In my passport No. S4649576, my name has been incorrectly mentioned as **NADENDLA PADMA.** I request that it be corrected to **NADENDLA PADMAVATHI** in accordance with my Aadhar.


# కొవ్వొత్తుల ప్రదర్శన లో పల్నాడు పౌరుల పిలుపు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులైన సైనికుల కు, వారి కుటుంబ సభ్యులకు కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్థాన్ దాడులకు గురై మరణించిన అమాయక పౌరులకు సంతాపం వ్యక్తం చేస్తూ నరసరావుపేట లోనీ అన్ని సాహిత్య, కళ ,ఆధ్యాత్మిక, సామాజిక సేవ సంస్థల యొక్క ప్రతినిధులు శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో ఒక సామాజిక ఐక్యవేదిక గా ఏర్పడి కొవ్వొత్తుల శాంతి ప్రదర్శనను స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా 'ఉగ్రవాదం నశించాలి', 'భారత సైనికులు అమర్ రహే' నినాదాలు చేసి వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. నిర్వాహకులు స్వర్ణచిన రామిరెడ్డి, అన్నదాన కమిటీ చేగు వెంకటేశ్వరరావు,బత్తుల మురళి, రావికింది సుబ్బారావు, కోటా వాణి, వేమన మహేష్, కొరారి రంజిత్, కట్టా కోటేశ్వరరావు, దోవల. మరియదాసు, నరసరావుపేట కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొన్న పాటి ఈశ్వరరెడ్డి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జాయింట్ కార్యదర్శి షేక్ బాజీ, గ్రంథాలయ ఉద్యమ ప్రతినిధులు షేక్ రసూల్, కె ఎం ఎల్ ప్రసాదు, రవికిరణ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం కృష్ణయ్య, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పి.వీరారెడ్డి, జాలయ్య, పి రామిరెడ్డి, వెంకటేష్ ,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల మండలంలో బెల్ట్ షాపులు జోరు

**మొదటిపేజి తరువాయి**

కలిసి విచవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ మధ్యనే బెల్టు షాపులో మద్యం సేవించి మద్యం బాబుల మధ్యన ఘర్షణ చెలరేగి మద్యం మత్తులో ఒక వ్యక్తి మరణించిన సంఘటన కూడా. జరిగినప్పటికీ ఎక్సైజ్ అధికారులు చర్యలు శూన్యం . ధరలు కూడా 10 నుండి 20 రూపాయలు అధికంగా అమ్మకాలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈమని గ్రామంలో షాపును ఎత్తివేసి బెల్ట్ షాప్ ను ఏర్పాటు చేసి అధిక ధరలు అమ్మడంతో మందుబాబులు. జేబులకు చిల్లులు పడుతున్నాయి అంటూ ఆందోళన చెంచుచున్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండల గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అధిక ధరలకు అమ్మకాలు కొనసాగిస్తుంటే ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం కారణమేమి టనీ. ప్రశ్నిస్తున్నారు. మండల గ్రామాల్లోని ఐదు షాపులస్థానా. లను మార్చి వాళ్లకు అనుకూలంగా అమ్మకాలు జరిగే ప్రదేశాల్లో పెట్టినప్పటికీ ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం లో మతలబు ఏమిటి అనేది సమస్యగా మిగిలింది .ఏది ఏమైనా ఎప్పటికైనా బెల్ట్ షాపులను అరికట్టి అధిక ధరలకు అమ్మకుండా HB సరసమైన ధరలకు అమ్మకాలు కొనసాగించే విధంగాను కేటాయించిన గ్రామాల్లోని షాపులను నియమించే విధంగా తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు ..

## సి బి ఎస్ ఈ 10, 12 తరగతి బోర్డు పరీక్షలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించిన పదవ తరగతి 12వ తరగతి బోర్డు పరీక్షలలో అమరావతి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ చుక్క పల్లి రమేష్ తెలిపారు. స్కూల్లో బుధవారం అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నగదు పురస్కారంతోపాటు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చుక్కపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఆసక్తి, పాఠశాల అందజేసిన క్రమబద్ధమైన బోధన, విద్యార్థులకు నిరంతరం ఆత్మవిశ్వాసం పెంపొందించే చర్యలు చేపట్టడం వల్ల, ఈ తరహా విజయం సాధ్యపడిందని అన్నారు. మొదటి నుంచి విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, నాణ్యమైన నైపుణ్యంతో కూడిన విద్యను అందించడం మా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముఖ్య ఉద్దేశం అన్నారు. మా విద్యార్థులు సమాజంలో విలువలతో కూడిన జ్ఞానాన్ని పొందడంతో పాటు, బయటకు వెళ్లిన తర్వాత కూడా ఎంచుకున్న రంగంలో ఉత్తమంగా రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయా విద్యార్థులు అభినందిస్తూ ఆశీర్వాదాలు అందజేశారు. ఈ అద్భుతమైన విజయానికి పాఠశాల డైరెక్టర్ చుక్క పల్లి రాకేష్, చుక్కపల్లి ప్రియాంక, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉషారాణి, ప్రిన్సిపాల్ రత్నమాల తదితరులు ఎంతగానో కృషి చేశారన్నారు.




మా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు మేము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ఈ విజయం మా విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కృషి అంకితభావానికి నిబద్ధతకు నిదర్శనమని చుక్కపల్లి రమేష్ పేర్కొన్నారు .12వ తరగతి బోర్డు పరీక్షల్లో అందరు విద్యార్థులు ప్రథమ శ్రేణి మార్కులు సాధించారన్నారు. శ్రీ సాయి దరహాస్ 500 కి 481 మార్కులు సాధించారని అలాగే కొమ్మనబోయిన మహేష్ కుమార్ 471 మార్కులు సాధించారని, కౌశిక్ సాయి పబ్బి శెట్టి 455 మార్కులు సాధించారని తెలిపారు. 10వ తరగతిలో లలిత శరణ్య 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి గుంటూరు ప్రకాశం జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. నిధి తోష్నివాల్ 491 మార్కులు సాధించాలన్నారు. ఏపూరి విజయ సారధి 486 మార్కులు సాధించారన్నారు.

## అధికారం ఉన్నప్పుడే అభివృద్ధి చేయటం కాదు

- ప్రతిపక్షంలో తమ బాధ్యత వహిస్తూ అధికార పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చి
- అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లటమే ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి లక్ష్యం
- మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ళ మేజర్ న్యూస్:– అధికారం ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నా అభివృద్ధి ధ్యేయంగా పనిచేయటమే వైఎస్ఆర్సిపి ఎజెండా అని మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి మీడియాకు వీడియో ద్వారా తెలిపారు. పిడుగురాళ్ల – జానపాడు ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వము ద్వారా 52వేల కోట్ల రూపాయలు నిధులను 2022 సంవత్సరములో ఆర్ఓబి నిర్మాణానికి మంజూరు చేయించడం జరిగిందన్నారు.తమ ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచి ఏజెన్సీకి కూడా అప్పగించటం జరిగింద న్నారు. 2023వ సంవత్సరములో రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించి, వీధిలైట్లను చివరకు జరిపించడం జరిగిందన్నారు. పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో ప్రభుత్వం మారిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఒక్క అంగుళం పని కూడా జరగలేదన్నారు. అందుకే రెండు మూడు నెలల నుంచి పత్రికా ప్రకటనల ద్వారా, సెల్ఫీ వీడియోల ద్వారా ఒక ఉద్యమాన్ని చేసామన్నారు. ఈఆర్ ఓబిపై హైకోర్టులో ప్రజా ప్రయోజనం వ్యాజ్యం కూడా వేయాలని ముందుకు పోయామన్నారు. అయితే వీడియోలు బాగా వైరల్ అయి సీఎం పేషే వరకు వెళ్లడంతో ఆర్ &బి అధికారులను, స్థానిక టీడీపీ నాయకులను చీవాట్లు పెట్టటం జరిగిందన్నారు. 15వ తేదీన మరలా శంకుస్థాపన చేయాలని పత్రికలలో చూసాం అన్నారు. ఒకసారి కాదు పది సార్లు శంకుస్థాపన చేసినా మాకు అభ్యంతరం లేదు మేమేమీ అడ్డుపడం. మాకు కావలసింది బ్రిడ్జ్ పూర్తి అవటం. మేము నాటిన విత్తనం వృక్షం అవ్వాలి ఫలాలు ఇవ్వాలి. బ్రిడ్జి పూర్తయితే జాన పాడు రూపురే ఖలు మారు తాయి అన్నారు. అదేవిధంగా పిడుగురాళ్లలో ట్రాఫిక్ సమస్య తీరు తుందన్నారు. అందుకు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా స్వాగతిస్తామన్నారు. మేము నాటిన వృక్షానికి నీళ్లు ఎవరి పోస్తే మాకేమి, మేము నాటిన విత్తనం వృక్షం అయిందా లేదా.. అదే మాకు కావాల్సిందన్నారు. ఏది ఏమైనప్పటికీ పనులు వేగంగా జర గాలని వచ్చే రెండు సంవత్సరాలలో బ్రిడ్జిపూర్తి అయ్యేవరకు తమ యొక్క ఉద్యమం ఇలాగే కొనసాగుతుందన్నారు. పిడుగు రాళ్ల పట్టణానికి ఒక మంచి పార్క్ కావాలని తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా కేంద్ర ప్రభుత్వం ద్వారా స్వచ్ఛ భారత్ క్రింద పది కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నారు. అక్కడ చెరువులో ఉన్న ఆక్రమణల్ని తొలగించి, ఆక్రమణలు జరగకుండా గోడ నిర్మించామన్నారు. ఈ విషయం కూడా ముందుకు తీసుకువెళ్తామని ప్రకటించటాన్ని స్వాగతిస్తున్నామ న్నారు. ఒక మంచి పార్కు పిడుగురాళ్ల ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రతి పక్షంగా మా బాధ్యత వహిస్తాం అభివృద్ధిలో ఎక్కడ అలసత్వం వహించినా ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపి ఆ పనులు జరిగేటట్టు ఖచ్చితంగా చేసి చూపిస్తామన్నారు.

## డ్వాక్రా మహిళలకు సరికొత్త యాప్..

### ఇంటి నుండే రుణ వాయిదాలను చెల్లించవచ్చు...



పిడుగురాళ్ల మేజర్ న్యూస్:– డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకులు, మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ (ఎంఎల్ సీసీ ) యాప్ ద్వారా రుణాలు ఇవ్వనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టటానికి మెప్మా కొత్తగా యాప్‌ను తీసుకొచ్చింది. డ్వాక్రా మహి ళలకు అందుబాటులోకి తీసుకువచ్చే యాప్ ద్వారా స్త్రీ నిధి రుణాలు వాయిదాలను నగదురహితంగా చెల్లించవచ్చు. వాయిదాల చెల్లింపులో జరుగుతున్న మోసాలను అరికట్టటానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు. రుణ వాయిదాల చెల్లింపుల్లో చాలా అవకతవకలు జరుగుతుండటంతో లక్షల రూపాయల నగదు పక్కదారి పడుతుంది. ఈ సమస్యకు యాప్ ద్వారా చెక్కు పెట్టనుంది. ప్రభుత్వం. ఈ యాపు ద్వారా బ్యాంకు లింకేజీ, శ్రీనిధి వంటి రుణాలను సక్రమంగా అందించవచ్చు. శ్రీనిధి రుణాలు పొందిన లబ్ధిదారులు ఇకపై తమ వాయిదాలను ఎవరికి వారే చెల్లించుకోవచ్చు. తద్వారా పారదర్శకత పెరుగుతుంది. నెలవారి వాయిదాలను ఆన్ లైన్‌లో చెల్లించిన వెంటనే మొబైల్‌కు మెసేజ్ వస్తుంది. దీంతో వాయిదా సొమ్ము ఎవరు స్వాహా చేయలేరు. రాష్ట్రవ్యాప్తంగా 2.74 లక్షల స్వయం సహాయ సంఘాల సమాచారం యాప్‌లో అందు బాటులో ఉంటుంది. ఈ యాప్‌ను బ్యాంకులకు అనుసంధానం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 బ్యాంకులకు చెందిన 2,006 బ్రాంచిలకు లాగిన్‌లో ఇచ్చారు. ఈ యాప్ ద్వారా రుణాలు ఇవ్వొచ్చని అధికారులు తెలిపారు. అంతేకాదు.. నెలవారి వాయిదాలను ఆన్ లైన్‌లో సులభంగా సురక్షితంగా చెల్లించవచ్చని తెలిపారు

## ప్రయాణీకుల మరిన్ని సౌకర్యాలు

### - ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్



తెనాలి, మేజర్ న్యూస్ : ప్రయాణికుల సౌకర్యార్థం తెనాలి ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది కాలంలో డిపోలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం, ఆధునిక కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్స్ ఏర్పాటు చేశామన్నారు. డిపో ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. బస్ స్టేషన్ ఆవరణలో వర్షపు నీరు నిల్వకుండా తగు చర్యలు చేపట్టామని చెప్పారు. ఇటీవల కాలంలో తెనాలి డిపోకు నూతనంగా 20 బస్ లు వచ్చాయని చెప్పారు. నూతన బస్ లను విజయవాడ కు నాన్ స్టాప్ సర్వీసులుగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల శ్రేయస్సుతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు.

## కార్మిక వర్గాన్ని రక్షించుకుందాం

### - జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**




ఈరోజు నరసరావుపేట అరండల పేటలో యూనియన్ బ్యాంక్ దగ్గర ఏఐటియుసీ ఆధ్వర్యంలో మే 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగస్తులకు కరపత్రాలు ప్రచారం చేయటం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ రైతు సంఘం నాయకులు చక్రవాకం సత్యనారాయణ రాజు ఖాదరవల్లి రవి రాజశేఖర్ శివ సాగరు విజయలక్ష్మి జమ్ములమడి గువెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# చేతిరాత ఆత్మవిశ్వాసం పెంచుతుంది

## అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ .కె. రవీంద్రనాథ్ రెడ్డి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

శ్రీ చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య కార్పోరేషన్ హైస్కూల్ లో 124 వ హ్యాండ్ రైటింగ్ శిక్షణా కార్యక్రమం మే నెల 12 వ తేదీ నుండి ఈ నెల 14 వ తేదీ వరకు అనగా మూడు రోజుల పాటు నిర్వహించినట్లు అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ .కె. రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. చివరిరోజైన బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చేతిరాత అంటే మార్కులు మాత్రమే కాదని విద్యార్థుల వైఖరి మారుస్తుందని, ఏకాగ్రతను పెంచుతుందన్నారు. అలాగే ఆత్మవిశ్వాసం పెంచుతుందని, ప్రత్యేక గుర్తింపును తెస్తుందన్నారు. అన్ని సబ్జెక్ట్స్ పై ఆసక్తిని పెంచి మంచి మార్కులు తెచ్చిపెడుతోందనితెలిపారు. 2019లో ప్రారంభమైన ఈ చేతిరాత ఉద్యమంతో నాకు అనుబంధం ఏర్పడిరామమోహనరావు శిక్షణలో 5000 మంది ఉపాధ్యాయులు, 61 వేలమంది విద్యాల చేతిరాతను మార్చారన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామమోహన్



రావు మాట్లాడుతు ఎండల్లో కూడా 56 మంది ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని చేతిరాతను అందంగా మార్చుకున్నారని తెలిపారు. హెడ్ మాస్టర్ లు, హిందీ పండిట్స్ అన్ని రకాల సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణ జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొన్నారని క్యాలిగ్రఫీ టీమ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు తెలియచేశారు.

# మూడు రోజులపాటు ఘనంగా తెలుగుదేశం పార్టీ మహానాడు : చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్:**

మహానాడు నిర్వహణపై లోకేశ్ నేతృత్వంలో మంత్రులు, నేతల సమావేశంసమావేశంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పల్లా శ్రీనివాసరావు మంత్రులు తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలోనే కనీవినీ ఎరగని రీతిలో ఈసారి మహానాడు ఉండబోతోందని తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కీలకమైన సమయంలో అనేక సవాళ్లకు ఎదురొడ్డి తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భానికి గుర్తుగా కడప వేదికగా 3 రోజుల పాటు నిర్వ హించబోతున్న మహానాడు పార్టీ అధినాయకత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారా యన. బుధవారం ఈ మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేశ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రులు, సీనియర్ నాయకుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, డీబీవీ స్వామి, రామానాయుడు, ఫరూక్, పల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ కడపలో మహానాడు నిర్వహణపైనే ఈ సమావేశంలోనే ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. మే 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభ, 29న బహిరంగ సభ నిర్వహణకు అధిష్ఠానం నిర్ణయం తీసుకుందన్నారు. తొలిరోజు టీడీపీ విధివిధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై , రెండో రోజు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తీర్మానాలపై చర్చ, మూడో రోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. మూడు రోజుల కార్యక్రమం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించాలని మంత్రులకు బాధ్యతలు అప్పగించాలని లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలోనే నిర్ణయించామన్నారు. తుది ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమావేశంలో తీర్మానించారు.

# అన్నక్యాంటీన్లకు వచ్చే వారందరికీ ఆహారం అందించేలా చర్యలు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్: అన్నక్యాంటీన్లల్లో ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, అందుకు తగిన విధంగా క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కమిషనర్ బుధవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేయడం ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయవచ్చన్నారు. క్యాంటీన్లలో ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటిని సమగ్రంగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



# నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్ మేళా..




సత్తెనపల్లి మేజర్ న్యూస్: హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు పట్టణంలోని టీచర్స్ మస్తాన్ ఐటిఐ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిఎస్సి కోర్టు సీనియర్ సూపర్నెంట్ పీవీపీ అంజనీకుమారి విచ్చేసి మాట్లాడారు. యువత దేశ సంపదని, చదువుకున్న ప్రతి వ్యక్తి తన చదువు ను సార్ధకం చేసుకునే క్రమంలో సంపాదన అనేది ఎంతో ముఖ్యమైనదని, నీ చదివే నీ జీవితానికి ఒక మార్గంలా పనిచేస్తుందన్నారు. యువత సమయాన్ని చదువుకున్న చదువుని సక్రమంగా ఉపయోగించుకున్నప్పుడు ఉన్నతమైన స్థితిని పొందవచ్చునని, చిన్ననాటి నుంచి చదువుపట్ల మక్కువ కలిగి తక్కువ సమయంలో స్థిరపడినప్పుడు భవిష్యత్తు ఎంతో బాగుంటుందని, దాని ద్వారా కుటుంబానికి సమాజానికి ఎంతో ఉపయోగ పడవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన సైనికులకు నివాళులర్పించి యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత సుమారుగా 180 మంది హాజరయ్యారు. కార్యక్రమానికి హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు అధ్యక్షత వహించారు. 17 వివిధ కంపెనీలలో ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ ట్రైనింగ్ సెంటర్ కో-ఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, బాల ఆదిత్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకటేష్ , వినుకొండ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ ఏసయ్య, గుంటూరు జిల్లా హెల్ప్ ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు సునీత, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య , ఉమ్మడి గుంటూరు జిల్లా హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల కృష్ణ , టీచర్స్ మస్తాన్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఎం కి వినతి పత్రం

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ రాష్ట్రంలోని వివిధ సంస్థల పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల గురించి ముఖ్యమంత్రి కి లెటర్ ఇవ్వటం జరిగింది దానికి మద్దతుగా పూర్వకంగా పంపించినందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కుహృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను అదేవిధంగా ముఖ్యమంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెంటనే స్పందించి రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 25 వేల లోపు ఎవరైతే ఔట్సోర్సింగ్ ఉన్నారు వారికి అన్ని సంక్షేమ పథకాలు రేషన్ కార్డు తల్లికి వందనం ఫీజు రీయింబర్స్మెంట్ మొదలైన వర్తింపజేసే విధంగా జీవో ఇవ్వాలని రాష్ట్ర వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.



## ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి




**తాడేపల్లి, మేజర్ న్యూస్ :**

పేద మధ్యతరగతి విద్యార్థులకు పెనుభారంగా మారిన ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. తాడేపల్లి ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలో కమిషనర్ కృత్తిక శుక్లాను బుధవారం కలసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య, ఎస్సార్,ఆక్స్‌ఫర్డ్ కళాశాలలో విచ్చలవిడిగా ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు అని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్యాంపస్ ఒక జిల్లాలో ఉంటే రాష్ట్రవ్యాప్తంగా పిఆర్‌ఓల చేత అడ్మిషన్లు చేస్తూ మోసానికి తెర లేపారని విమర్శించారు. ఎన్నికల ప్రచారాన్ని మించి కార్పొరేట్ విద్యా సంస్థలు మాయ మాటలు చెప్పి ప్రచారం చేస్తూ అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్ ఐ ఓ లు కేవలం ఆఫీసులకు పరిమితమై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా కమర్షియల్ బిల్డింగ్ లో తరగతులను నిర్వహిస్తూ విద్యను వ్యాపార సంస్థగా మారుస్తూ కళాశాల ఆవరణంలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు వేలకు వేలు పెట్టి దోపిడి చేస్తున్నారని దుయ్య బట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, సహాయ కార్యదర్శులు ఐ .రాజేష్, వీరేంద్ర ప్రసాద్, సభ్యులు ధీరజ్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

గత నెల 28వ తేదీ నుండి ఈనెల 14వ తేదీ వరకు తాడేపల్లి బైపాస్ రోడ్ లోని అమరావతి ఐకాన్ లో మంగళగిరి –తాడేపల్లి బాలోత్సవం, అమరావతి ఐకాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బాలల వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభ గురువారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కోశాధికారి గాదే సుబ్బారెడ్డి, అమరావతి ఐకాన్ అధ్యక్షులు ఎం వినోద్ కుమార్ తెలిపారు. రోటరీ క్లబ్ తాడేపల్లి ప్రముఖులతో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. క్లబ్స్ కింద ఓపెన్ ఆడిటోరియంలో వేసవి శిక్షణ శిబిరంలో నేర్చుకున్న వివిధ రకాల నృత్యాలను పిల్లలు ప్రదర్శించనున్నారని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### సిబిఎస్ఈ పరీక్షల్లో అద్భుత విజయం సాధించిన విద్యార్థులు

**పెదకాకాని,మేజర్ న్యూస్:–**

పెదకాకానిలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ (సీబీఎస్ఈ) విద్యార్థులు సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారని. ప్రిన్సిపల్ సిస్టర్ సంధ్యారాణి తెలిపారు. 113 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఎం. నవనీత్ 500లో 468 మార్కులతో అత్యధిక స్కోర్ సాధించారని,చి. సాకేత్, ఎస్. మనోహర్ ఇద్దరూ 500లో 467 మార్కులతో నిలిచారని విద్యార్థుల ఈ ఉత్తమ ప్రదర్శనపై పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సంధ్యా రాణి హర్షం వ్యక్తం చేశారు. వారు విద్యార్థుల కృషిని, నిబద్ధతను ప్రశంసించారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారాన్ని కూడా ఆమె కొనియాడారు.



## ప్రభుత్వ వైద్యశాలలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకుడు అప్పాపురపు నరేంద్ర ఆద్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం 51 వ సారి జరిగింది. దాత కటకం కాశీ విశ్వనాథం ధర్మపత్ని కాశీ కుమారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా 140 మంది నిరుపేద రోగులకు, వారి సేవకులకు స్వీట్ హాట్ తో పాటు ఉచితంగా భోజనం పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన గావించి నిస్వార్థంగా చేస్తున్న సేవకు ప్రతిఫలంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నం దుకు నరేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, డాక్టర్ జీవన జ్యోతి, ఫిజియోథెరపిస్ట్ జవ్వాజి రామమోహనరావు, సూరె కోటేశ్వరరావు, కట్టమురి అప్పారావు, పోతుగంటి నరసింహారావు పాల్గొన్నారు. సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకుడు అప్పాపురపు నరేంద్ర ఆద్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం 51 వ సారి జరిగింది. దాత కటకం కాశీ విశ్వనాథం ధర్మపత్ని కాశీ కుమారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా 140 మంది నిరుపేద రోగులకు,



వారి సేవకులకు స్వీట్ హాట్ తో పాటు ఉచితంగా భోజనం పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన గావించి నిస్వార్థంగా చేస్తున్న సేవకు ప్రతిఫలంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నందుకు నరేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, డాక్టర్ జీవన జ్యోతి, ఫిజియోథెరపిస్ట్ జవ్వాజి రామమోహనరావు, సూరె కోటేశ్వరరావు, కట్టమురి అప్పారావు, పోతుగంటి నరసింహారావు పాల్గొన్నారు.

## రిటైర్డ్ డీఎస్పీ బొప్పన విజయ్ కుమార్ కన్నుమూత

### నివాళులర్పించిన పోలీస్ అధికారులు, వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గతంలో విధులు నిర్వహించిన మాజీ పోలీస్ ఉన్నత అధికారి బొప్పన విజయ్ కుమార్ (75) బుధవారం ఉదయం అనారోగ్యంతో విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. విజయ్ కుమార్ భార్య బొప్పన విజయ్ కుమారి 2022లో అనారోగ్యంతో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వృత్తిరీత్యా పోలీస్ అధికారిగా ఉన్నత పదవులు అలంకరించి, నిజాయితీగా నిబద్ధత కలిగిన విజయ్ కుమార్ చిన్నతనం నుండి కమ్యూనిస్టు భావజాలంతో, అభ్యుదయ వాదిగా ఉండేవారు. నెల్లూరు జిల్లా, కలిచేడు గ్రామంలో 1950 ఫిబ్రవరి 10న ఆయన జన్మించారు. తండ్రి కమ్యూనిస్టు నాయకుడు, తల్లి ఉపాధ్యాయుని. తన తల్లిదండ్రులకు ఒక్కరే సంతానం. విజయ్ కుమార్ తండ్రి కమ్యూనిస్టు నాయకుడు కావడంతో చిన్నతనం నుండి అభ్యుదయ భావాలు కలిగి, సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య అడుగుజాడలలో నడిచారు. ప్రజానాట్యమండలి నాయకులు ఉన్నం బసవయ్య తో కలిసి పనిచేశారు. నెల్లూరు వి ఆర్ కాలేజీలో బీకాం పూర్తి చేశారు. కాలేజీ చదివే రోజుల్లో రాజీనామా, రాబందుల వేట వంటి అభ్యుదయ నాటికల్లో నటించి మెప్పించారు. మొదట ఆర్మీలో చేరారు. అనంతరం రైల్వే టి సి గా ట్రైనింగ్ తీసుకుంటూ ఉండగా, ఎస్సై గా సెలెక్ట్ అయి, బాపట్ల, చందోలు, నిడుబ్రోలు, చిలకలూరిపేట, మంగళగిరి, మాచర్ల, విజయవాడలో సి బి సి ఐ డి అధికారిగా, రైల్వేలో డి.ఎస్.ఆర్.పిగా విధులు నిర్వహించి 2008లో రిటైర్డ్ అయ్యారు. కళలపై మక్కువతో, కళాకారుని గాను, రచయితగా, కళాతృష్ణతో కళాకారులను ప్రోత్సహించడం, వివిధ కళారూపాలకు, కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించేవారు. అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక అధ్యక్షుడిగా పనిచేసిన విజయ్ కుమార్ మరణ వార్త తెలుసుకున్న పలువురు నాయకులు, అధికారులు మంగళగిరి పట్టణ పరిధిలోని, ఇప్పటం రోడ్డు ఎదురుగా ఉన్న వరుణ్ అపార్ట్మెంట్ లో ఆయన నివాసానికి విచ్చేసి భౌతిక కాయానికి పూలమాలల వేసి నివాళులు అర్పించి విజయ్ కుమార్ తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి నరసింహారావు, మంగళగిరి సిపిఎం సీనియర్ నాయకులు జేవి రాఘవులు, మంగళగిరి మండల మాజీ ఉపాధ్యక్షులు మొసలి ఫకీరయ్య, ఎస్ ఎస్ చంగయ్య, పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక కార్యదర్శి పివి రమణ, అమరావతి రాజధాని నాయకులు పి సుధాకర్ రావు, పి వి మల్లికార్జునరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, దండమూడి ప్రియాంక, విజయ్ కుమార్ కుమార్తెలు సునీల్ శ్రీనివాసుని, నీలిమ దుర్గ, కుటుంబ సభ్యులు ప్రసాద్ చౌదరి, బి. విజయ్ కుమార్ ఘోష్ తదితరులు ఉన్నారు.



## సమాచారం ఎందుకివ్వరు?

-సమాచార హక్కు చట్టమంటే లెక్కలేదా?

-అక్రమాలు వెలుగులోకి వస్తాయన్న భయమా?

-నూజండ్ల మండల “ఉపాధి” అధికారులు ఇష్టారాజ్యం

వినుకొండ మేజర్ న్యూస్ :- పాలనలో పారదర్శకత, పౌరుల భాగస్వామ్యం కాంక్షిస్తూ అవినీతి రహిత సమాజమేలక్ష్యంగా ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న సమాచారం హక్కు చట్టం–2005 అమలుకునోచుకోవటం లేదు. పౌరులు ఆయా విభాగాల నుండి కోరే సమాచారాన్ని నిర్ణీత గడువులోగాఇవ్వాల్సిన అధికారులు తమ అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయోనని సమాచార హక్కుచట్టం దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్న ఘటనలు నూజండ్ల మండలం, ఉపాధి హామీ పథకంవిభాగంలో చోటు చేసుకుంటున్నాయి. మండల పరిధిలోని 16వ విడత సోషల్ ఆడిట్ డీటీఎఫ్‌నకలుతోపాటు జాబ్ కార్డుల వివరాలు, మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన అనర్హులకుజారీ చేసిన జాబ్ కార్డుల వివరాలను సమాచార హక్కు చట్టం కార్యకర్త ఒకరు ది.25–02–2025వతేదీ సమాచారం కోరుచూ సమాచార హక్కు చట్టం–2005కు లోబడి దరఖాస్తు చేసుకోగా నిర్ణీతగడువులోగా అనగా 30 రోజులలోగా సమాచారం ఇవ్వవలసిన అధికారులు నేటికీ సదరు దరఖాస్తుకుసమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. సహచట్టానికి స్పందించని అధికారులు చట్టప్రకారంనడుచుకోకపోవటం, సమాచార హక్కు చట్టం దరఖాస్తులను బుట్టదాఖలు చేయటంపై మండలప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు సమాధానం ఇస్తేఎక్కడ తమ అవినీతి, అ క్రమాలు, తప్పుడు జాబ్ కార్డుల బాగోతాలు బయట పడతాయేమోనన్నదిఅధికారుల భయంగా కనిపిస్తుంది. అయితే చట్టానికి లోబడి నడుచుకోవాల్సిన అధికారులు సహచట్టం దరఖాస్తులకు సమాచారం ఇవ్వకపోతే ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొవటానికిసిద్ధపడినప్పటికీ, సమాచారం ఇచ్చేందుకు మాత్రం ముందుకు వస్తున్నట్లు కనిపించటం లేదు. ఉన్నతాధికారులు సమాచార హక్కు చట్టంను తమ చుట్టంగా మలుచుకొని అర్జీలు బుట్టదాఖలుచేస్తున్న ఉపాధి అధికారులపై తగు చర్యలు తీసుకొని సమాచార హక్కు చట్టం – 2005 లక్ష్యాలకుభంగం కలగకుండా, పారదర్శక పాలనకు అద్దం పట్టేలా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే.

# అంతర్గత డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

**-డ్రైన్లలో చెత్త వేసే వారికి అపరాధ రుసుం విధిస్తాం**

**-నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:.**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయాల వారీగా అంతర్గత డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, డ్రైన్లలో చెత్త వేసే వారికి అపరాధ రుసుం విధించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ పాత గుంటూరు, కొత్తపేట, సీతానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగ కార్మికులు తమకు కేటాయించిన ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రజలు రోడ్ల మీద, కాల్వల్లో వ్యర్ధాలు వేయడం తగ్గుతుందన్నారు. కార్మికులు, కార్యదర్శులు ప్రతి రోజు చెత్త సేకరణకు వెళ్లే సమయంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు తమకు కేటాయించిన ప్రాంతాల్లో కార్మికుల హాజరు, క్షేత్ర స్థాయిలో పనితీరు, ప్రజల అభిప్రాయాలను పరిశీలించా లని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులపై నివేదిక ఇవ్వాలన్నారు. వార్డ్ ల వారీగా బ్లాక్ స్పాట్స్ లేకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా గ్రీన్ మ్యాట్ లు, చెత్త వేయకూడదని బ్యానర్లను ఇంజినీరింగ్ అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వ్యర్ధాలు వేస్తున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో గమనించి, వారికి అపరాధ రుసుం విధించాలన్నారు. బిఆర్ స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ కి అంతరాయంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ నాగభూషణం, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**తాడేపల్లి, మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం చట్ట ప్రకారం కార్మికులకు రూ.26వేల వేతనం చెల్లించాలని, కోరుతూ ఈనెల 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి జాతీయ రహదారి వెంబడి కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈమేరకు కుంచనపల్లి జాతీయ రహదారి వద్ద పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను కలసి సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు జోజి బాబు, కృష్ణ తులసి, ప్రసాద్, వెంకటేశ్వరమ్మ, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం ప్రారంభం ముందే సంక్షేమ హాస్టల్స్ లో మరమ్మత్తులు చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్**




గుంటూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గ్రహాల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత 6 నెలలు నుండి మెస్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) జిల్లా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనమాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో కూడిన భోజనాన్ని అందించలేకపో తున్నారని వాపోయారు . రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు చాలీచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నారని. అనేకమార్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా కనీసం ఆ భవనాల వైపు కన్నెత్తి కూడా చూడలేదని మండిపడ్డారు. పక్షుల రాష్ట్ర ప్రభుత్వం సొంత భనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వార్డెన్, వాచ్మాన్ పోస్టులను భర్తీ చేయట్లేదని, ఇలా చేయకపోవడం వలన ఒకే వార్డెన్ మరొక హాస్టల్ కు ఇంచార్జ్ వార్డెన్ గా ఉండడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులన్నిటిని భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలో పీజీ చదివే విద్యార్థులకు గత ప్రభుత్వం జీవో నెంబర్ 77ను తీసుకువచ్చి విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకంగా మార్చిందని, నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ యువగలం పాదయాత్రలో ఈ జీవో నెంబర్ 77 రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. హామీ హామీగా మిగిలిపోయిన తప్ప ఆచరణలో లేదని మండిపడ్డారు. స్కాలర్షిప్ పెండింగ్ బకాయిని విడుదల చేయకపోవడం వల్ల పది లక్షల మంది విద్యార్థుల చేతులలో సర్టిఫికెట్లు లేక కోర్సు పూర్తయినా కూడా ఉద్యోగానికి వెళ్లలేని అయోమయ పరిస్థితిలో ఉన్నారని మాపోయారు. తక్షణమే విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో జిల్లా కార్యదర్శి యశ్వంత్, డేవిడ్, ప్రణీత్, కిరణ్, నితిన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవం

**-భక్తులకు భారీ అన్నదానం**



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహా ప్రతిష్టా మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతక ముందు ఉదయం ఐదు గంటలకు శ్రీ భక్తాంజ నేయ స్వామి వారికి సుప్రభాతం, మంగళవాద్య యుత దేవోత్థాపన, విష్వక్సేనారాధనం, పుణ్యా హం, ప్రాతస్సవనం, రత్నన్యాస, దాతున్యాస, యంత్ర స్థాపన పూజలు నిర్వహించారు. ఉదయం 6:40లకు శ్రీ స్వామి వారు ద్వారా పాలక, ఒంటె వాహన, జీవ, ధ్వజ, విమాన శిఖరాది పీఠారోహ ణం, పీఠ బంధనం, కళాన్యాసం, ప్రధమార్చన మహర్షి వేదన, దృష్టి కుంభం, ధేను దర్శనం, కన్యా బ్రహ్మణ నవధ్యాన దర్శనం, శ్రీ స్వామివారి దివ్య మంగళ విగ్రహ దర్శనం, ఆచార్య సన్మానం, మహా పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు తదితరులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు

## -కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం



మంగళగిరి, మేజర్ న్యూస్:

కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారని, అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారని గుర్తు చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించామని, మహానాడుకు తరలివచ్చే వారికి వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి, క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి: గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**గుంటూరు, మేజర్‌న్యూస్:** యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యానికి పాటుపడాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అరండల్ పేట 5/1 లో ది జెనిత్ స్పోర్ట్స్ షోరూమ్ ను ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడలు స్నేహాభావని పెంపొందించి, ఆరోగ్యానికి అవసరమన్నారు. క్రీడాకారులు టోర్నమెంట్ ల ద్వారా క్రీడా నైపుణ్యాలను మెరుగు పరుచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. మానసికోల్లాసంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. షోరూమ్ ఎండీ తోట సురేష్ మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా అంతర్జాతీయ స్థాయిలో ఉపయోగించే స్పోర్ట్స్ బ్రాండ్స్ ను తాము భారతదేశం నలుమూలలా విక్రయాలు జరుపుతున్నామని తెలిపారు. క్రీడా అభిమానులకు ఈ షోరూమ్ సంతృప్తిని ఇస్తుందని, అన్ని క్రీడలకు సంబంధించిన పరికరాలు లభిస్తాయని తెలిపారు. ఎంతో మంది క్రీడాకారుల మన్నిక పొంది, క్వాలిటీ స్పోర్ట్స్ గూడ్స్ అందచేస్తున్నామని మంచి పేరును గణించామని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), సామాజిక, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు చురుగ్గా ఏర్పాట్లు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు మండలం నాగులపాడు గ్రామంలో ఈ నెల 15న సాయంత్రం 5 గంటలకు తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, పాల్గొంటారని తెదేపా నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ, పశువర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడును మంగళవారం విజయవాడలో తన కార్యాలయంలో కలసి ఈ కార్య క్రమానికి ఆహ్వానించినట్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

## నరసరావుపేట రెవెన్యూ డివిజన్ అధికారులుతో జెసి సమీక్ష



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలో కలెక్టరేట్ లో నరసరావు పేట రెవెన్యూ డివిజన్ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే నిర్వహించారు. సమావేశంలో రీ - సర్వే, సివిల్ సప్లయస్,ఇమామ్ భూములు,వెబ్ ల్యాండ్ కరెక్షన్ లు,22- డీలేషన్స్, జి.ఓ,ఎం.ఎస్.30, నీటి తీరువా పన్ను వసూలు, రెవెన్యూ సమస్యలు పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని మండలాల రెవెన్యూ సమస్యలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు,పై అధి కారుల దృష్టికి తీసుకు వచ్చి,ప్రజా సమస్యల ను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మురళి, ఎడి సర్వేయర్, డీఎస్ఓ, నరసరావుపేట ఆర్డివో, నరసరావుపేట రెవెన్యూ డివిజన్ లో తహశీల్దార్లు,ఎం.ఎస్.ఎస్ లు,డిప్యూటీ తహశీల్దారు లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుపై ప్రయాణం జర భద్రం..!

- ట్రాక్టర్ పైనుంచి పడి ఒక వ్యక్తి మృతి
- వెల్లటూరు రోడ్డుపై ప్రమాద ఘంటికలు







**బొల్లాపల్లి మేజర్ న్యూస్** బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో సమీపంలో ఇటుకల.టాక్టర్ అదుపుతప్పి తప్పడంతో టాక్టర్ పై నుండి నుంచి కిందపడి మూరబోయిన అనంతరాములు.(23) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే మూలబైనా అనంత రాములు తెల్లగట్ల గ్రామం పుల్లలచెరువు మండలం ప్రకాశం జిల్లా వాసిగా గుర్తించారు ఇతను ఇటుకల బట్టి ఇలా పనిచేస్తూ ఇటుకలను వేరు వేరు ప్రాంతాలకు చేరవేస్తూ ఉండేవాడు స్థానికుల సమాచారం మేరకు ఉదయము 6 గంటల నుంచి 7 గంటల సమయంలో ఇటుకల లోడు వెల్లటూరు వస్తూ ఉండగా కొండ నుంచి దిగుతున్న సమయం లో ఎదురుగా వాహనం రావడంతో ఆ వాహనాన్ని తప్పించాలన్న ప్రయత్నంలో ఎదురుగా రోడ్డును ఆనుకొని ఉన్న కెనాల్ గుంతలో పడతాడేమోనని టెన్షన్ గా తిప్పుతూ అటు ఇటు తిప్పుతూ పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకు వెళ్లడంతో వెనుక ఉన్న ట్రక్కు అటు ఇటు తిరగడంతో ట్రక్కులో ఉన్న వ్యతికిల మొత్తం కిందపడి ఇంజన్ మీద ఉన్న ఎగిరి కింద పడటంతో అక్కడికక్కడే మరణించాడు స్థానికులు ఇచ్చిన సమాచారం అందించారు. ప్రమాదానికి గల కారణాలను కూడా స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ రోడ్లు ఇంత ఇరుగ్గా ఉన్న ఎన్నిసార్లు వీటి మీద సదరు అధికారులకు తెలియజేసిన వీటి గురించి పట్టించుకోవడంలేదని వీటి మీద ఇప్పటికైనా సరే అధికారులు కళ్ళు తెరిచి వాటి మీద తక్షణమే యాక్షన్ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు గతంలో ఈ కెనాల్ పైన సూర్య లో వార్త ప్రచురించిన దీని మీద ఎలాంటి స్పందన రాలేదు. దీనిని బట్టి అర్థమవుతుంది అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి చిన్న చిన్న లోపాల వల్ల ఎంత మంది ప్రాణాలు పోగొట్టుకోవాలో అధికారుల సమాధానం చెప్పాలి. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి వాటి పైన చేరును తీసుకోవడమే కాకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించి రోడ్డును విస్తరణ చేయాలని రోడ్డుకి కాలువకు ఉన్నటువంటి కెనాలను తిరిగి నిర్మించాలని ఇవి రోడ్డుకు సమాంతరంగా ఉండటం తోటి అక్కడకి వచ్చేంతవరకు వాహనాలకు కనపడకపోవడంతో అది సడన్గా చూడటంతో జనాలు భయాందోళనకు గురవుతున్నారని ఇలాంటి ప్రమాదాలు జరగడానికి ఇలాంటివి కూడా కారణమని ప్రజలు తెలియజేస్తున్నారు గతంలో రోడ్డు విషయమై పలుమార్లు సూర్య పేపర్ లో ప్రచురించిన వాటి మీద ఎలాంటి స్పందన లేదు ఇప్పటికైనా ఇలాంటి ప్రమాదాలను అరికట్టాలి అని అంటే తక్షణమే రోడ్డు మధ్యలో జరుగుతున్న వ్యాపారాలను నియంత్రించి రోడ్లకు ఇరువైపులా ఉన్న వాటిని తొలగించి రోడ్డు విస్తరణ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## చేబ్రోలు రజక పేట అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధతా కార్యక్రమ నిర్వహణ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చేబ్రోలు లోని రజక పేట అంగన్వాడి కేంద్రంలో బుధవారం ప్రీస్కూల్ సంసిద్ధత మేళా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. వెంకటరమణ, చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ యు .పద్మజ, ప్రద మ్ మేడం స్వాతి, చేబ్రోలు మండల విద్యాశాఖ అధికారి ఆర్. సుబ్బారావు, పొన్నూరు ఎం,ఈ.ఓ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా పలు రకాల యాక్టివిటీస్ ని చిన్నపిల్లలకు నేర్పించారు. వాటి మీద చక్కటి అవగాహన కల్పించారు. యాక్టివిటీస్ ను పిల్లల చేత ప్రాక్టికల్గా చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ లు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో ఉన్న చిన్నపిల్లలు పలు యాక్టివిటీల్లో చాలా చురుకుగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు, కాన్వెంట్లకు ఉన్న తేడాను చేబ్రోలు ఎంఈఓ సుబ్బారావు తల్లిదండ్రులకు వివరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. చిన్నారులకు తగినట్లు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆరు వెంకటరమణ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు వయసు ఉన్న చిన్నారులను తల్లిదండ్రులు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని దీనివల్ల చిన్న పిల్లలకు ఆటపాటతో కూడిన చదువుతోపాటు చిన్న వయసు నుంచి చక్కటి క్రమశిక్షణను అలవర్చుకునేలా అంగంన్వాడి కార్యకర్తలు శిక్షణ ఇస్తున్నారని దీంతోపాటు చిన్న పిల్లలకు చక్కటి పోషకాహారలతో కూడిన ఆహార పదార్థము అందజేస్తున్నారని, ఇది వారి మానసిక ఎదుగుదలకు, సారీరా ఎదుగుదలకు ఉపయోగపడుతుం దని స్పష్టం అంగన్వాడి కార్యకర్తలు కూడా ప్రభుత్వం ఆశించిన విధంగా చిన్నారులకు చక్కటి శిక్షణ ఇవ్వాలని, బాల్యం నుంచి వారికి క్రమశిక్షణతో కూడిన విధానాలను అలవాటు చేయాలని చెప్పారు.

# గుంటూరు తూర్పులో యువత భవితకు భరోసా

- **ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన**
- **46 కంపెనీలకు 2 వేలకుపైగా నిరుద్యోగులు హాజరు**
- **ఎంపికైన 701 మందికి నియామకపత్రాలు అందించిన ఎమ్మెల్యే నసీర్**
- **హాజరైన వారికి మంచినీళ్లు, మజ్జిగ సౌకర్యాల కల్పన**



**గుంటూరు జిల్లా మేడి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరంలో తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చేపట్టిన మెగా జాబ్ మేళా సూపర్ సక్సెస్ అయింది. బుధవారం స్థానిక జలగం రామారావు హైస్కూల్లో చేపట్టిన జాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 2 వేల మందికిపైగా నిరుద్యోగులు హాజరైన ఈ జాబ్ మేళాలో 701 మందికి వివిధ కంపెనీలకు నిరుద్యోగులు ఎంపికయ్యారు. వీరికి వెంటనే ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు. తొలుత మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నసీర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి విద్యార్థి జీవితానికి తాను భరోసాగా నిలుస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం నిరుద్యోగం పెరిగి పోయిందని, ఎక్కువ మంది డిగ్రీలు తీసుకుని బయటికి వస్తున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల నుంచి మెగా కంపెనీలను తీసుకొచ్చి జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 1995లో సీఎం చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ నిర్మాణం చంద్రబాబు నాయుడు చేపట్టారని, ఆ సమయంలో కంప్యూటర్లు భోజనం పెడతాయా ? అని ఎద్దేవా చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రపంచానికే రోల్ మోడల్ గా మారిందని, అక్కడ ఒక్కొక్కరు ఐదు అంకెల జీతం తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు తమ డిగ్రీలతోపాటు స్కిల్ డెవలప్ మెంట్ పై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇదే ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి మార్గదర్శకంగా మారుతుందని పేర్కొన్నారు. స్కిల్స్ పెంపొందించేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు, ప్రత్యేక కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్తను రూపొందించే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. యువత కేవలం ఉద్యోగాలవైపే కాకుండా పారిశ్రామికంగా ఎదగాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరైన వారికి మజ్జిగ, మంచినీళ్ల సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్ సమత, ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, వార్డు అధ్యక్షుడు భార్గవ్, జాగర్లమూడి శ్రీనివాస్, మహమ్మద్ హఫీజ్, శనక్కాయల రాజకుమారి, గుడిపల్లి వాణి, కొనకళ్ల సత్యం, కోటా పిచ్చిరెడ్డి, ఫిరోజ్, కొంగర ఏడుకొండలు, బాజీ మాస్టర్, ఆనంద్ సాగర్, పోతురాజు చంద్ర తదితరులు పాల్గొన్నారు.